# హరీశ్‌రావుకు లక్షన్నర మెజార్టీ ఇద్దాం

- మండలంలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం
- నియోజకవర్గ ప్రగతి కరపత్రాలు పంపిణీ

నారాయణరావుపేట, నవంబర్ 4 : నారాయణరావుపేటతోపాటు లక్ష్మీదేవిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించింది. నారాయణరావుపేటలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కె.ఎల్లయ్య, ఎంపీపీ ఉపాధ్యక్షుడు కోనయ్య గారి సంతోష్‌కుమార్, బుగ్గరాజేశ్వరాజేశ్వరాలయం చైర్మన్ పుసాల కిషన్ ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ మంత్రికి ఓటు వేయాలని అభ్యర్థించారు. హరీశ్‌రావు చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణరావుపేటను మండల కేంద్రంగా చేయడంతోపాటు అభివృద్ధికి మంత్రి కృషి చేస్తున్నారన్నారు. సిద్దిపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన మంత్రికి లక్షన్నర మెజార్టీ అందించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ప్రకాశ్, బాబు, మల్లి, దేవరాజు, వీర మల్లారెడ్డి పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులను వివరిస్తూ...**

సిద్దిపేట రూరల్, నవంబర్ 4 : తొమ్మిదేండ్లలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. మండలంలోని రాఘవాపూర్, రావురూకులలో బీఆర్ఎస్ యువ నాయకులు ఇంటింటికీ వెళ్లి నియోజకవర్గ ప్రగతి కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



నారాయణరావుపేటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సిద్దిపేట రూరల్ : రాఘవాపూర్‌లో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు



కోనాయిపల్లి వేంకటేశ్వర ఆలయంలో నామినేషన్ పత్రాలకు పూజలు చేసిన అనంతరం సీఎం కేసీఆర్‌తో బీఆర్ఎస్ నేత మోహన్‌లాల్

## మోహన్‌కు సీఎం కేసీఆర్ ఆత్మీయ పలకరింపు

సిద్దిపేట, నవంబర్ 4 : సీఎం కేసీఆర్ తన నామినేషన్ పత్రాలకు పూజలు చేయడానికి నంగునూరు మండలం కోనాయిపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి వచ్చిన సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నేత మోహన్‌లాల్‌ను పలకరించారు. మోహన్ బాగున్నావా అంటూ ఆత్మీయంగా పలకరించారు. సీఎం కేసీఆర్ పలకరించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## మంత్రి హరీశ్‌రావుకే మా ఓటు

**-ఏకగ్రీవ తీర్మానపత్రం అందజేసిన ప్రశాంత్‌నగర్ రెడ్డి సంక్షేమ సంఘం**



ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని మంత్రి హరీశ్‌రావుకు అందజేస్తున్న రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు

సిద్దిపేట కమాన్, నవంబర్ 4: సిద్దిపేట అభివృద్ధి ప్రదాత బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి హరీశ్‌రావుకే తమ ఓటు అంటూ పట్టణంలోని ప్రశాంత్‌నగర్‌కు చెందిన రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని శనివారం మంత్రి హరీశ్‌రావుకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి, నాయకులు రజనీకాంత్‌రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు ఉన్నారు.

## మంత్రి హరీశ్‌రావుకు దేడ్ లాక్ పక్కా..

సిద్దిపేట టౌన్, నవంబర్ 4 : 'ఔర్ ఏక్ దక్కా.. దేడ్ లాక్ పక్కా' అనే నినాదంతో బీఆర్ఎస్ నాయకులు ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టారు. మంత్రి హరీశ్‌రావును లక్షన్నర మెజార్టీతో గెలుపించాలని కోరుతూ 37 వార్డు కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మిఆనంద్ శనివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. భారీ మెజార్టీతో గెలుపించుకుందామని ఆమె పిలుపునిచ్చారు.



ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## కరాటే పోటీలో సిద్దిపేట క్రీడాకారుల ప్రతిభ




రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో పతకాలు సాధించిన క్రీడాకారులు

సిద్దిపేట టౌన్, నవంబర్ 4 : హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో స్కూల్ ఫెడరేషన్ ఆల్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలు జరిగాయి. ఈ టోర్నమెంట్‌లో అండర్-13 విభాగంలో కటమెమొంటో సిద్దిపేటకు చెందిన అస్మాతరనుమ్, అండర్-9 విభాగంలో అబ్దుల్ అహ్మద్ అలీబేగ్ కుమితేలో కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. కరాటే పోటీల్లో 600మంది క్రీడాకారులు పాల్గొన్నారు. టోర్నమెంట్‌లో మంచి ప్రతిభ కనబర్చిన అస్మా తరనుమ్, అబ్దుల్ అహ్మద్ అలీ బేగ్‌ను జపాన్ కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పాషా అభినందించారు.

**రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు సిద్దిపేట క్రీడాకారుడు**

సిద్దిపేట, నవంబర్ 4 : రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్‌పోటీలకు సిద్దిపేట క్రీడాకారుడు వినయ్ ఎంపికైనట్లు బాస్కెట్ బాల్ సంఘం అధ్యక్షుడు మహేశ్ కుమార్ తెలిపారు. శనివారం సంగారెడ్డి జిల్లా అందోల్‌లో జరిగిన అండర్-19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాస్కెట్ బాల్ జిల్లా పోటీల్లో రాణించిన పట్కారి వినయ్ రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. వినయ్‌ను మహేశ్ కుమార్, కోచ్, సెక్రటరీ వంశీ అభినందించారు.

## నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలి

సిద్దిపేట, నవంబర్ 4 : ఎన్నికలు ముగిసే వరకూ అధికారులు, సిబ్బంది నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని ఎన్నికల వ్యయ పరిశీలకుడు వెంకదేశ్ సూచించారు. శనివారం సాయంత్రం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సిద్దిపేట ఆర్డీవో అధ్వర్యంలో ఎంసీసీ, ఎఫ్ఎస్‌టీ, వీఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీవీటీ అధికారుల టీంతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని టీంలు ఎన్నికల నిబంధల ప్రకారం నడుచుకోవాలని, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా జరిగేలా చూడాలని కోరారు. ఫిర్యాదులు, సలహాల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, 08457359950 నెంబర్‌ను సంప్రదించాలని రిటర్నింగ్ అధికారి రమేశ్‌బాబు తెలిపారు. సమావేశంలో అధికారులు, పోలీస్ సిబ్బంది, సహాయ ఎన్నికల అధికారులు, అర్బన్ మండల తహసీల్దార్ దిలీప్ నాయక్, సంపత్ కుమార్, సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

## అక్రమ మద్యంపై ఎక్సైజ్ ప్రత్యేక దృష్టి

సిద్దిపేట టౌన్, నవంబర్ 4 : సాధారణ ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం నిల్వలు, నేర సమాచారం కోసం ఎక్సైజ్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. సిద్దిపేట ఎక్సైజ్ శాఖ కలెక్టరేట్‌లో జిల్లా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని ఎక్సైజ్ సీఐ ఆకుల శ్రీనివాస్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో జరిగేలా ఎక్సైజ్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని చెప్పారు. వైన్స్ షాప్‌ల నుంచి కొనుగోలు చేసిన మద్యం సరినదైనా కాదో తెలుసుకోవడానికి వీరీట్ మొబైల్ యాప్‌ను వినియోగించి క్యూర్ కోడ్‌ని స్కాన్ చేయడం ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అక్రమ మద్యం సరఫరా నిల్వల గురించి ప్రజల నుంచి ఫిర్యాదుల సమాచారం కోసం, ఎక్సైజ్ శాఖ ప్రత్యేకంగా జిల్లాలో ఎక్సైజ్ శాఖ కంట్రోల్ రూమ్ 8712658927కి లేదా అబ్కారీ శాఖ కమిషనర్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 సమాచారం ఇవ్వాలని కోరారు.

# బీఆర్ఎస్‌పై విషం కక్కితే సహించం

- బీఆర్ఎస్ ప్రభుత్వ పదవులు అనుభవించినప్పుడు ప్రజా సమస్యలు గుర్తుకు రాలేదా..?
- మేధావుల సంఘమా.. పొన్నం అనుబంధ సంఘమా ప్రజలకు తెలియజేయాలి
- విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రజితావెంకన్న



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజితావెంకటట్, ప్రజాప్రతినిధులు, నాయకులు

హుస్నాబాద్, నవంబర్ 4 : మేధావుల ఫోరం పేరుతో ప్రజాసమస్యలపై చర్చా కార్యక్రమం అంటూ నిర్వహిస్తున్న సదస్సులో బీఆర్ఎస్‌పై విషం కక్కితే సహించేది లేదని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితా వెంకన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్ హెచ్చరించారు. శనివారం హుస్నాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర రైతురుణ విమోచన కమిషన్ మాజీ సభ్యుడు కవ్వ లక్ష్మారెడ్డి, ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం హుస్నాబాద్‌లో ప్రజాసమస్యలపై సదస్సు పేరుతో సభలు పెడుతున్నారని, ఈ సదస్సు ప్రజల కోసమా.. లేక కాంగ్రెస్ కోసమా అనేది తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పదవులు అనుభవించినప్పుడు గుర్తుకు రాని ప్రజాసమస్యలు ఎన్నికల సమయంలో గుర్తుకొస్తున్నాయా అని ప్రశ్నించారు. లక్ష్మారెడ్డి, పాపిరెడ్డి నడుపుతున్నది మేధావుల సంఘమా లేక పొన్నం అనుబంధ సం ఘమా అనేది చెప్పాలన్నారు. 2014కు ముందు ఇప్పటికి జరిగిన అభివృద్ధి ఈ మేధావులకు కనపడటం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మేధావులు తమ భావజాలం నుంచి బయటకు వచ్చి తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనను సమర్థించాలని హితవు పలికారు. సమావేశంలో మార్కెట్ చైర్‌పర్సన్ ఎడబోయిన రజనీతిరుపతిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, నాయకులు బండి పుష్ప, కొంకటి నళినీదేవి, ఆకుల వెంకట్, తిరుపతిరెడ్డి, ఎండీ అయూ బ్, ఇంద్రాల సారయ్య, చిరంజీవి, విజయభాస్కర్, డాక్టర్ రవి, శ్రీనివాస్, స్వరూప పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

★ CIVIL Site Engineer with Experience 5 years. Job Location: Chanda Nagar. Contact: +91 9912990546.
NT-322737

★ *హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244-All

KIDNEY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.